క్లుప్తంగా

వర్షపునీటిని ఒడిసిపట్టాలి



మాట్లాడుతున్న మునియా నాయక్

రాయచోటి : ప్రతి వర్షపునీటిని ఒడిసిపట్టాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ మునియా నాయక్ అన్నారు. సోమవారం యూత్ రెడ్ రిబ్బన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రకృతిలోని స్వచ్ఛమైన గాలి, నీరు మానవాళికి ప్రధానమైనవన్నారు. వీటిలో స్వచ్ఛమైన నీరు చాలా ఎంతో విలువైందని చెప్పారు. ఈ నీటిని పరిరక్షించడం మన బాధ్యత అన్నారు. అనంతరం జిల్లా నెహ్రూ యువజన విభాగం అధికారి కె.మణికంఠ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తాగునీరు కలుషితమవుతోందని పేర్కొన్నారు. మన జీవనదులు విషతుల్యమవుతూ ప్రాణికోటికి పెను విపత్తుగా మారిందన్నారు. భవిష్య తరాలకు ఈ సమస్య మరింత జటిలం కాకుండా నివారించాలంటే వర్షపు నీటిని వృథాగా పోనీయకుండా ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నీటి నిర్వహణ సంస్థ బాలమునెయ్య, వెంకటేశ్వర్లు, సురేంద్రారెడ్డి, రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ



ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

చిట్వేలి : పండుగలు, ఉత్సవాలు, శుభకార్యాలు సందర్భంగా పేదల కడుపు నింపేందుకు అన్నదానం చేసేందుకు ముందుకు రావాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేలి శాఖ చైర్మన్ చొడవరం సురేంద్రరెడ్డి, అధ్యక్షుడు కంబగిరి మునిరావులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కొత్త బస్టాండ్‌వాసి కందులకోటి కుమారుడు లక్షత్ నాయుడు పుట్టినరోజును పురస్కరించుకొని మానవత ఆధ్వర్యంలో పేదలు, యాచకులు, పారిశుద్ధ్య కార్మికులకు ఆహారపొట్లాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, దాతలు పాల్గొన్నారు.

నేడు కనకదుర్గమ్మ తిరునాల

పుల్లంపేట : పీవీజీపల్లె వద్ద వెలసిన కనకదుర్గమ్మ తిరునాల నేడు మంగళవారం జరుగనుంది. ఉదయం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కాయాకర్పూరం సమర్పించడంతోపాటు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నారు. అలాగే పెద్దఎత్తున దాతలు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. అలాగే ప్రత్యేక అలంకారణలతో చాంధినీ బండ్లు భక్తులను కనువిందు చేయనున్నాయి. పుల్లంపేట ఎస్ఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించండి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విధిగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డిలతో కలిసి పరిశీలించి విద్యార్థుల వద్ద ఆరా తీశారు. కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఈఓ రామ్మోహన్‌రెడ్డికి నివాళి

సిద్దవటం : సిద్దవటం సింగిల్ విండో సీఈఓ రామ్మోహన్‌రెడ్డి ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మూలపల్లె గ్రామంలో ఈయన మృతదేహానికి సోమవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, ఉపాసి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మసీదుల్లో షబ్-ఏ- బరాత్ ప్రార్థనలు

కడప కల్చరల్ : కడప నగరం జిల్లా కోర్టు ఎదురుగాగల మజ్జిద్–యే–రోషన్ మున్వర్‌లో మంగళవారం రాత్రి 10 గంటలకు పండుగ నమాజ్ నిర్వహించనున్నట్లు అస్థానె హుసేనియా పీఠాధిపతి, మసీదు ఇమామ్ హజరత్ మౌలాన సయ్యద్‌షా మహమ్మద్ షహజాద్ హుసేనీ సాహెబ్ తెలిపారు. మంగళవారం షబ్బే బరాత్‌ను పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల ముమ్మర ప్రచారం

- వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి
- సిద్దవటంలో ప్రచారంలో పాల్గొన్న రాజంపేట ఎమ్మెల్యే మేడా



సంబేపల్లె : విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



పుల్లంపేట: ప్రచారంలో ఎంపీపీ బాబుల్ రెడ్డి



రాయచోటి అర్బన్: ఓటును అభ్యర్థిస్తున్న నేతలు



సిద్దవటం: పట్టభద్రులకు కరపత్రాన్ని అందజేస్తున్న రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సిద్దవటం : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ బలపరిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సిద్దవటం మండలంలోని మూలపల్లెలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సీహెచ్.రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టభద్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టభద్రులకు కరపత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న మంచి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్‌సీపీ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం విశాఖపట్నంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి. సుబ్బయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, మండల యూత్ కన్వీనర్ క్రిష్ణచైతన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఏకుల రాజేశ్వరిరెడ్డి, జవహర్‌బాషా, గోపాలస్వామి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, సయ్యద్ నూర్, వెంకటరమణారెడ్డి, క్రిష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, తుర్రా ప్రతాప్, ఎం.సుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, మునిరెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, ఈశ్వరయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

గాలివీడు : వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యతా ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ఎంపీపీ జిల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ యదుభూషన్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్ మొహిద్దీన్ ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లను కోరారు. సోమవారం వారు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించారు.

రాయచోటిలో..

రాయచోటి అర్బన్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాషా విస్తృతంగా ప్రచారం చేశారు. సోమవారం ఆయన కౌన్సిలర్ ఆసిఫ్ అలీఖాన్, వైఎస్‌ఆర్‌సీపీ నేతలతో కలసి 22వ సచివాలయం పరిధిలోని పలువీధులలో తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. జగనన్న నాయకత్వం రాష్ట్రానికి ఎంతైనా అవసరమన్నారు. జగనన్న మద్దతుతో ఎన్నికల బరిలో ఉన్న వెన్నపూస విజయానికి వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులు కృషి చేయాలంటూ కోరారు.

ఎంపీపీ మద్దిరేవుల ఆధ్వర్యంలో..

లక్కిరెడ్డిపల్లి : వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు కోరారు. సోమవారం వెన్నపూసకు మద్దతుగా నలంద, విశ్వభారతి, మనీషా హైస్కూల్లో, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, బాలయోగి గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాల, దేవళంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి, ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, బాల సుబ్రమణ్యం, సర్పంచ్‌లు నాగిరెడ్డి, రమణ, ఎంపీటీసీలు జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, కొండారెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుంతకల్లు రైల్వేబోర్డు సభ్యులు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి మండలంలోని పట్టభద్రులను కోరారు. మండలంలోని పలు పాఠశాలలు కార్యాలయల్లో సోమవారం బ్యాలెట్ నమూనాను చూపించి కరపత్రలను పంపిణీ చేశారు. వైఎస్సార్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేయాలని విజ్ఞప్తి చేశారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలను గెలిపించాలని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిదంబర్‌రెడ్డిలు కోరారు. సోమవారం మండలంలోని దేవపట్ల జెడ్పీ ఉన్నత, ప్రాథమిక, సంబేపల్లె జెడ్పీ ఉన్నత, ఆదర్శ పాఠశాల, దేవపట్ల బాలికల కళాశాలలోని ఉపాధ్యాయులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ అభ్యర్థుల నమూనా బ్యాలెట్ పత్రాన్ని చూపి మొదటి ప్రాధాన్యతా ఓటును వెన్నపూసకు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, వడ్డి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ శ్రీధర్‌రెడ్డి తదితరులున్నారు.

చిన్నమండెంలో..



చిన్నమండెం: వెన్నపూసకు మద్దతుగా ప్రచారంలో దేవనాథరెడ్డి

చిన్నమండెం : వైఎస్‌ఆర్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి కోరారు. సోమవారం చిన్నమండెంలో వైఎస్‌ఆర్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా దేవనాథరెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు నజీర్ అహమ్మద్, ముసల్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు ఏజాస్ ఆలీఖాన్, రమేష్, కో–ఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, నాయకులు చుక్కా అంజనప్ప, సలీమ్, శారుల్లా, మురళీ, బుర్హాన్‌ఖాన్, రాజేంద్ర, సజాదు, శేషారెడ్డి, వెంకటరమణారెడ్డి, రమణ పాల్గొన్నారు.

వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు జగనన్నకు రుణపడివుండాలి



నందలూరు: ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ మేడా

నందలూరు(రాజంపేట) : సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాదిమంది యువతీయువకులు ఉద్యోగ అవకాశాలను కల్పించినందుకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రుణపడివుండాలని మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగిరెడ్డిపల్లె అర్బన్‌లో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు జిల్లా సెక్రటరీ సయ్యద్‌అమీర్, సర్పంచ్ సూర్యనారాయణ, మండల కో–ఆప్షన్ సభ్యుడు కలీం, నడివీధి సుధాకర్, బీసీ నాయకులు హిమగిరి యాదవ్, పెనుబాల నాగసుబ్బయ్య, అరిగెల నాని, ఎంపీటీసీ సుభాన్, దళితనాయకుడు కాకిచంద్ర, వార్డు మెంబరు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నందలూరు, పాటూరు తదితర గ్రామ సచివాలయ పరిధిలో ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేయనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి వేయించి సమష్టి కృషితో గెలిపించుకుందామని పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి తెలియజేశారు. సోమవారం సచివాలయ సిబ్బందికి, ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు సమావేశమై ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లూరమ్మ జాతరకు పూర్తయిన ఏర్పాట్లు



జాతర ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రమేష్‌బాబు

చిన్నమండెం : మల్లూరమ్మ జాతర మంగళవారం (నేటి) నుంచి మొదలకానుంది. ఇందుకోసం ఏర్పాట్లను ఆయా శాఖ అధికారులు పూర్తి చేశారు. ఎస్ఐ రమేష్‌బాబు తన సిబ్బందితో కలిసి సోమవారం జాతర ప్రాంగణాన్ని, వాహనాల పార్కింగ్ స్థలాన్ని, దుకాణాల ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా జాతరకు వచ్చే చాందినీబండ్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు చేశారు. 80 మంది పోలీసు సిబ్బందితో అమ్మవారి జాతరకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే జాతర ప్రాంగణంలో పలు రకాల దుకాణాలు వెలిశాయి.

ధరల నియంత్రణలో పాలకులు వైఫల్యం

పెంచిన ధరలను తగ్గించాలంటూ ధర్నాలో మహిళా సమాఖ్య నేతల డిమాండ్



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

రాయచోటి అర్బన్ : రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో పాలకులు ఘోర వైఫల్యం చెందడం దారుణమని జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు మర్రి సుమిత్ర అన్నారు. పెంచిన ధరలను తగ్గించాలంటూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆ సంఘం నాయకురాళ్లు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమిత్ర మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయన్నారు. ధరలను నియంత్రించాల్సిన పాలకులు ఆపని చేయకపోగా కార్పొరేట్ల చేతిలో కీలుబొమ్మల్లాగా మారారన్నారు. ధరల పెరుగుదలతో పేదలు మూడుపూట్ల తిండి తినలేని దుస్థితి నెలకొంటోందన్నారు. ఇష్టారాజ్యంగా పెరిగిపోతున్న గ్యాస్, డీజల్, పెట్రోల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు సంధ్య, ప్రభావతి, రాధికతోపాటు మహిళలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కబ్జాపై చర్యలు తీసుకోండి

పట్టణ పరిధిలో పేదలకు మంజూరు చేసిన ఇంటిస్థలాలను కబ్జా చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో సిపిఐ రాయచోటి కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ 2010 –12 సంవత్సరాల్లో మున్సిపల్ పరిధిలోని ప్రజలకు గొర్లముదివీడు గ్రామం చెర్లోపల్లె పరిధిలో ఏజీ గార్డెన్ వద్ద ఇళ్ల స్థలాలు మంజూరు చేశారన్నారు. ఆర్థిక స్తోమత లేని కారణంగా కొందరు అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న కొందరు పేదల స్థలాలను కబ్జాచేసి రెవెన్యూ అధికారుల సహాయ, సహకారాలతో నకిలీ డీ ఫారాలను సృష్టించి విక్రయించి లక్షలు సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపించారు. అనంతరం ఈ మేరకు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రంగారెడ్డి, పుల్లయ్య, సుమిత్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కేశవరావుతోపాటు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో ప్రమాణాలు పాటించాలి



పెట్రోల్ నిల్వలను పరిశీలిస్తున్న తహసీల్దార్ పీర్ మున్నీ

ఓబులవారిపల్లె : మండలంలోని పెట్రోల్ బంకుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు పాటించాలని తహసీల్దార్ పీర్ మున్నీ అన్నారు. సోమవారం చిన్న ఓరంపాడు రమ్య పెట్రోల్ బంకును తహసీల్దార్ పీర్ మున్నీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పెట్రోల్ బంకులో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పెట్రోల్ బంకులలో వ్యత్యాసాలు ఉన్నట్టు ఆరోపణలు రావడంతో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మండలంలోని పెట్రోల్ బంకులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రెడ్డి ప్రసాద్‌తో కలిసి పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కారమయ్యేలా చూడాలి

నూతనంగా ఎంపికైన జిల్లా కమిటీకి పిల్లి పిచ్చయ్య సూచన



నూతనంగా ఎన్నికైన పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డిని సన్మానిస్తున్న పిచ్చయ్య

రాజంపేట : పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసే చెన్నారెడ్డి, రామ్మూర్తినాయుడు ప్యానెల్ జిల్లా కమిటీగా ఏర్పడటం అభినందనీయమని రాజంపేట తాలుకా ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి పిచ్చయ్య అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి విలేకర్లతో మాట్లాడుతూ ఆదివారం జిల్లా ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఎన్నికలల్లో చెన్నారెడ్డి, రామ్మూర్తినాయుడు ప్యానెల్ జిల్లాలోని అన్ని తాలుకాల పెన్షనర్ల సంఘం ప్రతినిధులు ఎన్నుకున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామ్మూర్తినాయుడు ఎన్నికల్లో గెలిచారన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారించే విధంగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. కారుణ్య నియమాకాల విషయంలో ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కేవీకృష్ణయ్య, జి.చలపతి, కె.నరసింహులు, సుబ్బరామయ్య, గౌస్‌ఖాన్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్ రావు

పెనగలూరు : స్పందనపై వచ్చే అర్జీలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం రెవెన్యూ సిబ్బందితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన నుంచి వచ్చిన అర్జీలను మీమీ పంచాయతీలకు చెందిన సమస్యలను సంబంధిత అర్జీదారులతో చర్చించి వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే రెవెన్యూకు సంబంధించి అర్జీలను సచివాలయాలు ద్వారా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

ప్రకృతి ఎరువులతో అధిక దిగుబడి



క్షేత్రస్థాయిలో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్న ఏడీఏ జయరాణి

లక్కిరెడ్డిపల్లి : పంటసాగు చేసే ముందు భూమిలో పోషకాలు పెరగాలంటే ప్రకృతి ఎరువులు వాడాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. సోమవారం అప్పకొండయ్యగారిపల్లె గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనం సాగు చేసేటప్పుడు కచ్చితంగా భూములు సారవంతాన్ని పెంపొందించుకోవడానికి భూసార పరీక్షలు చేసి ప్రకృతి ఎరువులను వాడాలన్నారు. పంటసాగు చేసి కోతకు వచ్చేవరకు పొలాన్ని రైతు గమనించాలన్నారు. ప్రస్తుతం మండలంలో వేరుశనగ పంట సాగు ఆశాజనకంగా ఉందని, ప్రకృతి ఎరువులు వాడటం వల్ల మంచి దిగుబడులు వస్తాయని ఆమె సూచించారు. ప్రతి రైతు శిక్షణ పొంది ఇతర రైతులకు తెలియజేయాలన్నారు. మన చుట్టు ఉండే ఆకులతో కషాయాలు తయారు చేసుకోవచ్చన్నారు. దీంతో ఘన, ద్రవ జీవామృతం పొలానికి వాడడం వల్ల చీడపీడలను నివారించవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కాంతమ్మ, సిబ్బంది సరస్వతి, నాగార్జున, చంద్రమోహన్ రెడ్డి, గంగిరెడ్డి, సాహిర్ బాషా, నాగమణి, లక్ష్మీదేవి, అంజనమ్మ, వీరారెడ్డి, రామాంజులమ్మ, రెడ్డయ్య, వెంకటరమణ, రాజేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పల్లకీలో ఊరేగిన భద్రకాళి సమేతుడు

రాయచోటి టౌన్ : భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారు పల్లకీలో ఊరేగారు. సోమవారం రాత్రి మూల విరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి రంగు రంగుల పూలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి పల్లకీలో ఉంచి మాఢవీధులలో ఊరేగించారు. స్వామి వారి పల్లకీ ఉత్సవానికి స్థానిక భక్తులతో పాటు కన్నడ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. పల్లకీ సేవలో ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యస్వామి, చంద్రశేఖర్‌స్వామి, నాగభూషణ్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

బాలింతలకు బేబీ కిట్ల పంపిణీ

ఓబులవారిపల్లె : ముక్కవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం బాలింతలకు వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకుడు ముక్కా లక్ష్మీకాంత్‌రెడ్డి సొంత నిధులతో బేబీకిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కీ.శేలు ముక్కా సుదర్శన్‌రెడ్డి జ్ఞాపకార్థం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన ప్రతి మహిళకు బేబీకిట్‌లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అంతేకాకుండా శస్త్ర చికిత్సకు ఉపయోగించే ఆటోక్లేవ్ యంత్రాన్ని పీహెచ్‌సీకి సమకూర్చారు.

కూలిపోయేదాకా కునికిపాటేనా?



కుర్నూతుల అగ్రహారం వద్ద ఉన్న బ్రిడ్జి పాడైన దృశ్యం

లక్కిరెడ్డిపల్లె నుంచి పందిళ్లపల్లెకు వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న మద్దిరాల వంకపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. ఈ మార్గం గుండా ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆదమరిస్తే అంతే సంగతులంటూ పలువురు వాహనదారులు వాపోయారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు మేల్కొని ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకముందే చర్యలు చేపట్టాలని పలువురు వేడుకుంటున్నారు.

– లక్కిరెడ్డిపల్లి



బ్రిడ్జి కింద ఉన్న పునాది పాడైన దృశ్యం